సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 08, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందాలి

## విద్యా, వైద్యానికి ప్రాధాన్యత



సూర్యాపేట (చివ్వెంల), మేజర్‌న్యూస్‌: విద్యా, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. బుధవారం ముందుగా స్థానిక హుజుర్‌నగర్, ఏరియా ఆసుపత్రిని సహచర మంత్రులైన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలించి రోగుల వార్డులలో కలియ తిరిగి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఏర్పాటు చేసిన వైద్య వసతులపై వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేద, నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలందాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో మారుమూల మండలాల నుండి వచ్చే రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందాలని వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్న పిహెచ్‌సి లో వసతుల కల్పన, ఏరియా ఆసుపత్రిలో కావలసిన వసతులపై ప్రతిపాదనలు సత్వరమే అందించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కింద 1800 వ్యాధులకు రూ. 487 కోట్లు ఖర్చు చేస్తున్నామని అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అన్ని ఆసుపత్రులలో డైట్, శానిటేషన్, డ్రగ్స్ కొరత లేకుండా ఉంచాలని ఏ ఒక్క పేషంట్ కూడా బయట మందులు కొనుగోలు చేయకుండా ఉండాలని అలాగే రోగులకు సర్కార్ దవఖానాల పై విశ్వాసం పెరగాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల స్టాఫ్ నర్సులకు ఉద్యోగాలు అందించిందని త్వరలో వైద్యాధికారుల నియామకాలు చేపట్టుల జరుగుతుందని అన్నారు. సూర్యాపేటలో మెడికల్ కళాశాల సమస్యలను త్వరలో

మిగతా 2లో

# ప్రేమ జంటలను బెదిరించి ఆభరాణాలు, డబ్బుల దోపిడీ

## మూఠ అరెస్ట్



నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ చివారులో గత కొద్ది రోజులుగా ప్రేమ జంటలను బెదిరించి సెల్ ఫోన్లు, భంగారం ఆభరాణాలు, నగదు దోపిడి చేస్తున్న ఆరుగురి ముఠాను బుధవారం అరెస్టు చేసినట్లు నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని

మిగతా 2లో

# జిల్లా పోలీస్ కార్యాలయంలో కెమిస్ట్-డ్రగ్గిస్ట్ యజమానులతో సమావేశం

## ఎటువంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు...

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి





నల్లగొండ జిల్లా బ్యూరో

ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నందున, ఇటీవల ఒక మెడికల్ షాప్ పైన కేసు పెట్టడం జరిగిందని, ఎటువంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెమిస్ట్-డ్రగ్గిస్ట్ యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మెడికల్ షాప్ యజమానులు సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమనిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు. ఎలాగైతే షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ ప్రకారం సంబంధిత లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే సంబంధిత మందులు విక్రయించాలని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయిస్తే స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 లోని సెక్షన్ 27(బి)(ఐ) ప్రకారం సంబంధిత లైసెన్స్ ప్రకారం బిల్ నెంబర్, డాక్టర్ పేరు, వినియోగదారుని పేరు డ్రగ్ పేరు, అన్ని రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలి లేని యెడల శిక్షార్హులు అవుతారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు నింబంధన ప్రకారం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ దాసు, సిఐలు రుద్వీర్ కుమార్, శ్రీను, కెమిస్ట్-డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటపతి, మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# యాసంగిలో వరి సస్య రక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించా

- జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్
- రైతు ఉత్పత్తిదారుల సంఘంతో రైతులకు ఎంతో మేలు
- రైతులందరూ సమన్వయంతో పనిచేసి అధిక లాభాలు పొందాలి
- ఎఫ్‌పిఒ ద్వారా రైతులు సబ్సిడీ ద్వారా యంత్ర పరికరాలు పొందవచ్చు

మునుగోడు, మేజర్‌న్యూస్ : యాసంగి వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలి అని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు.బుదవారం మండలంలోని సింగారం గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించి ప్రస్తుత యాసింగి వరి పంటలను ఆశించు తెగుళ్లు మరియు ఎరువుల యజమాని పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఎఫ్ పి. ఒ నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘంను రైతులు ఏర్పాటు చేసుకోవడం వలన రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పొందవచ్చు అన్నారు. పండించిన పంటలను ఎఫ్‌పిఒ ద్వారా కొనుగోలు చేసి మంచి ధరలు పొందవచ్చు అన్నారు.రైతుల ఉత్పత్తిదారుల సంఘం ద్వారా యంత్ర పరికరాలు,ట్రాక్టర్లు ,హార్వెస్టర్లు, వరి నాటి యంత్రాలు ,పంటకోత యంత్రాలు, డ్రోన్లు,పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లు, పండిన పంటలు ఆరబెట్టుకివాడానికి సోలార్ డ్రాయ్యర్లు రాయితీపై పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్,పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ ,ఎఫ్ పి. ఒ సీఈవో కర్నాటి రాంబాబు, రైతులు కట్ట సుధీర్ రెడ్డి ,దేప జాన్ రెడ్డి సోమగో ని రామస్వామీ,చంద్రమౌళి , సోమగోనీ శ్రీనివాస్, రావుల వెంకటమ్మ, కారింగ్ వెంకన్న ,కట్టుముళ్ల శేఖర్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వివరాలు 8లో

సూర్య



# మిత్రుడికి ఆర్థిక చేయూత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 1988-89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. వారితో కలిసి చదివిన, చిట్యాల పట్టణానికి చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక అతను చికిత్స చేయించుకోడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి బాల్య మిత్రులందరూ కలిసి ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. స్థానికంగా ఉన్నవారితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు కూడా బుధవారం చిట్యాలకు విచ్చేసి నూనె శ్రీనివాస్ ఇంటికి వెళ్లి, అతనికి ధైర్యం చెప్పి, పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిరిగిరి దశరథ రెడ్డి, గంజి వెంకటేశం, చిరుమర్తి యాదయ్య, ఏళ్ల వెంకన్న, కూరెళ్ల యాదయ్య, పల్లె వెంకన్న, ఏల మల్లేష్, దాడి అరుణ, గడ్డం వరలక్ష్మి, కోడి జానకి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి లక్షా యాభై వేల విరాళం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నకు ఇటుకుల పహాడ్ గ్రామ చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ లక్షా యాభై వేల రూపాయల చెక్కును విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మార్చి 23న శివాలయాన్ని ప్రారంభించనున్నారు. తాజా మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్, గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కోక యాదయ్య, నాయకులు నక్క మల్లేష్, పొన్నె బోయిన వెంకన్న, రాచకొండ గణేష్ లకు రామకృష్ణ గౌడు చెక్కును అందజేశారు.

# ఘనంగా పారిశుద్ధ్య వారోత్సవాలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా పారిశుద్ధ్య వారోత్సవ కార్యక్రమాలు మండలంలో నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం రోడ్లను ఊడ్చారు. నేటి నుంచి మురికి కాల్వలో పూడిక తీయడం, పిచ్చి మొక్కలు తొలగించడం శానిటైజేషన్ కార్యక్రమం వంటివి జరుగుతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెందు మోహన్ రెడ్డి, జెడ్పిటీసీ పాశం సురేందర్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, స్పెషల్ అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న సమ్మక్క - సారక్క జాతర

## అన్నదానం ప్రారంభించిన మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ







కోదాడ, మేజర్ న్యూస్ : తొగర్రాయిలో సమ్మక్క - సారక్క జాతర కొనసాగుతున్నది. మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ దంపతులు, పూజారి గవిని సైదమ్మలు అన్నదానం ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. జాతర సందర్భంగా పండుగ వాతావరణం నెలకొన్నది. పలు ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు.

# ఉద్యోగాలకు ఎంపికైన కిట్స్ విద్యార్థినులు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. అకాడమోర్ కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 30 మంది విద్యార్థినులు ఎంపికైనట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎండి ఎజాజ్ తెలిపారు. విద్యార్థినులను అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ పి గాంధీ అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించి శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వైద్యం అందిస్తాం. కోదాడలో 26 కోట్లతో 100 పడకల వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన. సిటీ స్కాన్, ట్రామా సెంటర్ మంజూరు. ఆసుపత్రుల్లో మౌళిక వసతుల కల్పనలకు ప్రాధాన్యత, మంత్రులు రాజ నర్సింహ, నలమాద ఉత్తమ్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పేదల ప్రభుత్వంలో పేద, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందాలని ఆదిశగా వైద్యాధికారులు బాధ్యతాయుతంగా సేవలందించాలని సూచించారు. బుధవారం స్థానిక 14 వార్డులో పాత రూ. 26 కోట్లతో చేపట్టే 100 పడకల ప్రాంతీయ వైద్య శాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంకల్పం అర్హులైన పేదలకు మెరుగైన వైద్యం అందాలని హైదరాబాద్ తరహాలో జిల్లాలోని సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడలలో అందాలని అలాగే ప్రతి పిహెచ్‌సి లలో మందుల కొరత ఉండకూడదని సూచించారు. హుజూర్‌నగర్, కోదాడలలో చెరో చోట సిటీ స్కాన్, టిఫా అల్ట్రాసౌండ్ లను మంజూరు చేస్తున్నట్లు వారంలో ఏర్పాటు చేయాలని సూచించారు. తదుపరి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలని పేదలకు, నమ్మకం, విశ్వాసం పెరగాలని వైద్యులు ఆ దిశగా సేవలందించాలని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రెడ్లకుంట గ్రామం కింద 5 వేల ఎకరాల సాగుకు రూ. 47 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామని త్వరలో లిఫ్ట్ ప్రారంభించుకుటామని మరికొన్ని లిఫ్టల మరమ్మతులకు కూడా నిధులు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్ర వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు నీరు అలాగే రోడ్లకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించామని ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు తప్పక అమలు చే స్తామని పేర్కొన్నారు. ఆసుపత్రుల వారీగా వసతుల కల్పనపై సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టీనా, కమిషనర్ అజయ్, డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి, డిఎంహెచ్ఓ కోటా చలం, ఏరియా ఆసుపత్రుల పర్యవేక్షకులు డా. మురలీధర్ రెడ్డి, కరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రేమ జంటలను బెదిరించి ఆభరాణాలు, డబ్బుల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

నర్సింహారెడ్డి కాలనీకి చెందిన కుంచెం సైదులు, కుంచెం ప్రశాంత్, కొత్తగూడెం గ్రామానికి చెందిన చింతా నాగరాజు, రాంనగర్‌కు చెందిన అన్నపూరి లక్ష్మణ్, శివరాత్రి ముఖేష్, నర్సింహారెడ్డి కాలనీకి చెందిన కుంచెం రాజులు ఒక ముఠాగా ఏర్పడి ప్రేమ జంటలను దోపిడి చేశారని తెలిపారు. బుధవారం ఉదయం నల్లగొండ టూటౌన్ సిఐ, ఆయన సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు నల్లగొండ చివారు లో ఉన్న నర్సింహారెడ్డి కాలనీకి చెందిన నేరస్తుడు కుంచెం చందు ఇంటికి వెళ్లి అతని ఇంటిలో ఉన్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారు చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నార్కట్‌పల్లి అద్దంకి హైవే పై వెళ్ళే ప్రయాణీకులు, ప్రేమ జంటలు, కాళీ స్థలంలో ఏకాంతంగా ఉన్న సమయంలో వారి సెల్‌ఫోన్లలో వీడియో తీసి బెదిరించి, కొట్టి వారి దగ్గర ఉన్న నగలు, సెల్‌ఫోన్లు డబ్బులు తీసుకునే వారని తెలిపారు. ఈ విషయము బాధితులు భయపడి ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయేవారని, దోచుకున్న డబ్బులను మధ్యానికి ఇతర విలాసాలకు ఖర్చు చేసుకునే వారమని ముఠా సభ్యులు తెలిపారని చెప్పారు. వీరి వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లు రెండు ఉంగరాలు, రెండు టీవీలు, వాచ్, మూడు ఫ్యాన్లు, డ్రిల్లింగ్ మిషన్, ఇన్వర్టర్, హోమ్ థియేటర్, గ్యాస్ స్టవ్, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# వాసవీ క్లబ్ విజయం కోదాడ అధ్యక్షుడిగా గుండా ప్రవీణ్ కుమార్

కోదాడ, మేజర్ న్యూస్ : వాసవీ క్లబ్ విజయం కోదాడ అధ్యక్షుడిగా గుండా ప్రవీణ్ కుమార్, సెక్రటరీగా పోలా సురేష్, కోశాధికారిగా యాదా కిరణ్‌లను ఎన్నుకున్నారు. క్లబ్ రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, చల్లా విజయ శేఖర్, డీఐ వంగవీటి లోకేశ్వరరావు, ఇమ్మడి సతీష్ బాబు, బండారు శ్రీనివాసరావు, వంగవీటి నాగరాజు, చిత్తలూరు భాస్కర్, ఓరుగంటి సత్యనారాయణ, పురుషోత్తం, రాయపూడి వెంకటనారాయణ పాల్గొన్నారు.



# మతి భ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు



గుండాల, మేజర్‌న్యూస్ : మన తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయి మతి భ్రమించి మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో ఉండి ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం తో పాటు రెండు నెలలు కాకముందే ఇచ్చి హామీలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్‌లలోపు ఉచిత విద్యుత్తు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచక్షణ కోల్పోయి నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారని, బాల్కసుమన్ కెసిఆర్ గడి దగ్గర కాపల కుక్కల నోటికి ఏది వస్తే అది మాట్లాడుతు న్నాడని మరోసారి ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పిన నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన శిక్ష అనుభవించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, కోల్కొండ యాదగిరి, రాజరత్నం, దశరథ పాల్గొన్నారు.

# పట్టణానికి చేరుకున్న దేవతామూర్తులు





కోదాడ, మేజర్ న్యూస్ : కోదండరామాలయం ప్రతిష్టా మహోత్సవం మార్చి 20న జరగనున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆలయంలో ప్రతిష్టించాల్సిన దేవతా మూర్తులు పట్టణానికి చెరుకున్నాయి. పట్టణ వాసులు కేరింతలు కొడుతూ శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి ఆలయం నుంచి విష్ణురామ్ థియేటర్ వరకు ర్యాలీగా విగ్రహాలను తీసుకొచ్చారు. సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి, వెంకటేశ్వర స్వామి, సింహ వాహనం తదితర విగ్రహాల ప్రతిష్ట జరిగే వరకు విష్ణురామ్ థియేటర్‌లో భద్రపర్చనున్నారు. ధర్మకర్తలు నాగుబండి రంగా, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, శ్రీధత్, చెన్నకేశవరావు, జగిని ప్రసాద్, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమీటి సమావేశం

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అబివృద్ధి కమీటి సమావేశం బుదవారం అబివృద్ధి కమీటి కో-కన్వీనర్ గోమారి సుధాకర్ రెడ్డి ఆద్యక్షతన నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య



అతిథిగా అబివృద్ధి కన్వీనర్ తెలంగాణ ఉద్యమానాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి పాల్గొని మాటలాడుతు కళాశాలలో మౌళిక సదుపాయాలను కల్పించడం,కళాశాలలో ఆడ్మిషన్లు పెంచడం తదితర అంశాలపై చర్చించినారు. ఈ కార్యక్రమములో కో-కన్వీనర్లు అతికం లక్ష్మీనారాయణ, కొల్పుల వివేకానంద,కమీటి సభ్యులు శేక్ హమీద్ పాషా, శ్రీను, బాస్కర్‌రెడ్డి, పెంట నర్సింహ,ఏశాల ఆశోక్, మద్ది వెంకట నర్సింహరెడ్డి, వినయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గోన్నారు.

# ఈనెల 16న గ్రామీణ బంద్, సమ్మెను విజయవంతం చేయండి

## - పల్లెర్ల అంజయ్య



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ : వ్యవసాయ కూలీలకు,రైతుల,కార్మికుల ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా ఈనెల 16వ తేదిన దేశ వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్,నిరసన కార్యక్రమమును విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మండల పరిదిలోని చీమలకొండూరు,ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో బంద్,నిరసన కార్యక్రమాలకు కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం అంజయ్య,కూకుట్ల చొక్కా కుమారి మాటలాడుతు అనుక పోరాటాల ఫలితంగా సాధంచుకున్న ఉపాధి హామీ పథకంను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం నూతన బడ్జెట్‌లో నిధులను తగ్గిసు,కొత్త కొత్త చట్టాలను తీసుకు వస్తున్నారని తెల్పారు. నేడు కూలీలకు బతులుగా డ్రోన్లు వాడుతున్నారని, కూలీల జీవితాలు అగమ్మగోచరంగా తయారైనాయని అన్నారు. రేషన్ షాపుల ద్వార 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని డిమాండ్ చేసారు. లెబర్ కోడ్డులను రద్దు చేస్తు,2022 విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని,2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అందరికి విద్య, ఉపాధి, ఉద్యోగం అందించాలని అందుకు నిరసనగా చెపడుతున్న ఈనెల 16న బంద్‌ను, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో యం.లూర్దయ్య, భవిత,ఎం.జ్యోతి,సునీత,అమృత, సంతోష పాల్గోన్నారు.

# గ్యాస్ కార్యాలయం ఎదుట మహిళలు ధర్నా

## - సోమన సబిత



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన "ఆరు గ్యారంటి"పథకాలను అమలు చేయకుండ కాలయాపన చేస్తుం దని, వెంటనే అమలు చేయాలని కోరుతు భువనగిరి పట్టణంలోని సరస్వతి ఎంటర్‌ప్రైజేస్ ఇండియాన్ గ్యాస్ కార్యాలయం ముందు తెలంగాణ మహిళా సమఖ్య జిల్లా సమితి అద్యక్షురాలు సోమన సబిత ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా సబిత మాటలాడుతు 500లకే ప్రభుత్వం గ్యాస్ పంపిణి చేయాలని, కృత్రిమముగా కొరతను సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కొందరు ఇండ్లలో నిల్వ చేసుకుని ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, అధికారులు వెంటనే ఇంటింటికి పోయి వేలు ముద్రలను,కేవైసిని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ ములో పట్టణ కార్యదర్శి రుక్మిణి, రేష్మ, పూజిత, అలివేలు, మౌనిక పాల్గోన్నారు.

# సిఐటియు ఆద్వర్యంలో సంతకాల సేకరణ




భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 16వ తేదిన దేశ వ్యాప్తంగా సిఐటియు ఆద్వర్యంలో చేపడుతున్న బంద్, నిరసన కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని గ్యాస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆద్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్బంగా మాయ దశరథ మాటలాడుతు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల, రైతుల,కార్మికుల ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా బంద్ నిర్వహిస్తున్నామని తెల్పారు.

# "భువనగిరి మున్సిపాలిటి యాప్" పైన అవగాహన



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎఎస్‌సిఐ సహకారంతో భువనగిరి మున్సిపాల్ కమీషనర్ నాగిరెడ్డి ఆద్వర్యంలో బుదవారం మున్సిపాల్ కార్యాలయంలో "భువనగిరి మున్సిపాలిటి యాప్"పైన అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ వర్క్ షాపులో మున్సిపాల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో పౌర సేవలతో పాటు సెప్టిక్ ట్యాంక్‌లను ఖాళీ చేయడం కోసం ప్రత్యేక లింకును అందుబాలోకి తీసుకురావడం జరిగింది. ఈ యాప్‌ను సిబ్బందికి తెలియపరచి,తద్వార ప్రజలు కూడ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని,యాప్ ద్వార వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని,తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెల్పారు. ఈ వర్క్ షాపులో ఎఎస్‌సిఐ ప్రతినిధులు చిరంతన శ్రీ ఓం ప్రకాశ్,అవినాష్,ప్రసాద్,దోసపాటి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు.

# నేడే ఎమ్మెల్యే కుంభం జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం




భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినంను పురష్కరించుకుని టీం కుంభం భువనగిరి వారి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని భువనగిరి క్లబ్ అవరణలో ప్రతిమ సాయి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరంనకు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం ఇద్దాం-ప్రజల ప్రాణాలను కాపాడుద్దాం.

# వట్టిమర్తిలో పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా వెన్నపూసల భవ్య, కలెక్టర్‌గా రాచకొండ శరణ్య, జిల్లా విద్యాశాఖ అధికారిగా కొంపెల్లి భార్గవి, డిప్యూడి డిఇఓగా మునుగోటి శృతి వ్యవహరించారు. అద్భుతంగా పాత్రలను నిర్వహించిన విద్యార్థులకు బహుమతి అందజేశారు. హిందీ సబ్జెక్టును ఉత్తమ బోధన చేసిన రాచకొండ ప్రణవి గణితాన్ని బోధించిన ఏం సరస్వతికి పిఎసిఎస్ చిట్యాల డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇటీవల కాలంలో పదవి కాలం పూర్తిచేసిన గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, గ్రామపంచాయతీ సభ్యులను, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాల యాదగిరిని శాలువాతో ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్, ఉపాధ్యాయులు ఎన్.యాదయ్య, పి.ఆనంద్, పి.రామకృష్ణ, సూర్య ప్రకాష్, నీరజ,రాజు,మధు ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ సభ్యులు పాఠశాలకు ఈ సందర్భంగా బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో పృధ్వి గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### గత 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో

# ప్రభుత్వ హస్టల్ల నిర్వహణ లోపభూయిష్టం

### – బర్రె నరేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటీవల భువనగిరి పట్టణంలోని ఎస్సీ ప్రభుత్వ హస్టల్లో 10వ తరగతి విద్యార్థినుల ఆత్మహత్యలను యాదాద్రిభువనగిరి జిల్లా యువజన కాంగ్రేస్ జిల్లా ఆద్యక్షులు బర్రె నరేష్ తీవ్రంగా ఖండించారు. గత 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ హస్టల్లోని మౌళిక వసతులను కల్పించడంలో,వార్డెన్ల నియామకంలో నిర్లక్షం,అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టోచ్చిన విధంగా ఉన్నది.ఒక్క వార్డెన్ కు అన్ని ప్రభుత్వ హస్టళ్లను అప్పగించడం మరి దారుణం అని అన్నారు.మంగళవారం ఒక టూరిస్టులాగున వచ్చిన బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత విద్యార్దుల ఆత్మహత్యలకు యుందు తన తండ్రిని అడగాలని,కేవలం కుటుంబ పాలనను కొనసాగించి,నేడు మొసలి కన్నీరు కార్చడం మరి విడ్డురంగా ఉన్నదని బర్రె నరేష్ విమర్శించారు.ఇప్పటికే ప్రజలు తగిన బుద్ది చెప్పినప్పటికి జ్ఞానోదం కలగలేదని,రాబోవు రోజులలో ప్రజలు మరి తరిమి తరిమి కోడుతారని అన్నారు.అత్మహత్యలు చేసుకున్నా కుటుంబాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ధైర్యం చెపి,వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారని,తక్షణ సాయంగా తన వంతుగా రూ॥లక్ష ఆర్దిక సహయంను అందించారని తెల్పారు.గత 10 సంవత్సరాల కాలంలో ఎనాడు మహిళల సమస్యలపైన పోరాటాలను చేయని వారి రాజకీయాలు చేయడం ఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# నిద్రావస్థలో పొనుగోడు జి.పి. సిబ్బంది

### బీసీ నాయకుడు ధనుంజయ నాయుడు ఎద్దేవా

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారని.... కొత్త ప్రభుత్వం ఏర్పడ రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు జాతీయ నాయకుల విగ్రహాల ముసుగుల తొలగించకపోవడం శోచనీయమని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన పొనుగోడు లోని ఒక



జాతీయ నాయకుడికి ఉన్న ముసుగులు తొలగించకపోవడాన్ని చూసి... తక్షణమే గ్రామపంచాయితీ సిబ్బంది స్పందించి గ్రామంలో ఉన్న అన్ని పార్టీల దిమ్మెలు అన్ని రాజకీయ పార్టీల జాతీయ నాయకుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని ఆయన కోరారు. గత పాలకవర్గం ఆ పని చేయలేకపోయిందని, కనీసం ఇప్పుడు బాధ్యత తీసుకున్న స్పెషల్ ఆఫీసర్లైన ఆ పనిని చేయాలని స్థానికంగా ఉన్న చైతన్యవంతమైన యువత స్పెషల్ ఆఫీసర్లతో సక్రమంగా పనిచేయాలని సాధ్యమైనంత తొందరలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే వార్డు మెంబర్ మొదలుకొని పంచాయితీ సర్పంచ్ వరకు పాలకవర్గం ఉంటేనే ప్రజలకు వెసులుబాటుగా ఉంటుందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ నాయకులు యల్లబోయిన సింహాద్రి , చిలక రాజు శ్రీను ఉన్నారు.

# గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...






గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిడేపల్లి మండల కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో బుధవారం గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ తల సేమియా వ్యాధి అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని అది వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధి అని పిల్లలు మూడు నెలలు వయసు నుంచి ఆరు నెలల వయసులో ఉన్నప్పుడు మాత్రమే బయటపడుతుందని రక్తంలో ఉండే రక్త కణాలలో ఉండే ఆల్ఫా, బీటా కణాల క్రియ శక్తి తగ్గడం వల్ల ఈ వ్యాధి ఉన్న పిల్లలకి 15 రోజులకు ఒక సారి రక్త మార్పిడి చేయవలసి ఉంటుందని కావున ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి పసిపిల్లల ప్రాణాలను కాపాడి ప్రాణదాతలుగా నిలవాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలసేమియా ట్రస్ట్ హైదరాబాద్ కి చెందిన డాక్టర్ రాజకుమార్, వినయ్ కుమార్, గెండెపోగు నరేష్, రమణ, రఘు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు, నకిరేకంటి సతీష్, కొత్తపల్లి రవి చామకూరి హరీష్, పిట్ట రాజు, వినోద్, నాగరాజు, నకిరేకంటి రవి, మచ్చ రవి, పవన్, మైసయ్య, మాచర్ల నాగార్జున, శేఖర్, టెంట్ హౌస్ శ్రీను పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు తక్షణమే నీరు విడుదల చేయాలి

### కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు తక్షణమే నీరు విడుదల చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి కోరారు. సాగర్ నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ దావఖానాల్లో మెరుగైన వైద్య సేవలందిస్తాం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు

### కోదాడలో 100 పడకల వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన

### మంత్రులు రాజనర్సింహ, ఉత్తమ్, తుమ్మల ఎమ్మెల్యే పద్మావతి





కోదాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ దావఖానాల్లో మెరుగైన వైద్య సేవలందించేలా కృషి చేస్తామని మంత్రులు రాజనర్సింహ, ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కోదాడలో రూ.26 కోట్లతో 100 పడకల వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కోదాడకు సిటీ స్కాన్, ట్రామా సెంటర్ మంజూరు చేసినట్లు వివరించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. సాగు నీరు, తాగు నీరు ప్రజలకు అందేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్టినా, కమిషనర్ అజయ్, డైరెక్టర్ కర్ణన్, కలెక్టర్ వెంకట్రావు, అధనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, వెంకటరెడ్డి, డీఎంహెచ్ఓ కోట చలం, ఏరియా ఆస్పత్రుల పర్యవేక్షకులు డాక్టర్ మురళీదర్ రెడ్డి, కరుణ్ కుమార్, కోదాడ ఆస్పత్రి సూపరింటెండెంట్ దశరథ నాయక్, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతం చేయండి



చిలుకూరు, మేజర్‌న్యూస్ ః మండల వ్యాప్తంగా పారిశుద్ధ్యయ వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల ఎంపీడీవో ఈదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఒకటో వార్డులో పారిశుద్ధ్య వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ్య వారోత్సవాలను రోజుకొక వార్డులలో నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ పారిశుద్ధ్య వారోత్సవాల వలన మండలంలోని అన్ని గ్రామాలు పరిశుభ్రంగా తయారవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఫరీఫుద్దీన్ ఒకటవ వార్డు మెంబర్ మముధా బేగం,ఉపేందర్, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తమచేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బుధవారం కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో పశువుల సంత పక్కనే ఉన్న గ్రౌండ్లో ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని,శారీరక ఎదుగుదలకు ఎంతో తోడ్పాటును అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ పిసిసి సభ్యులు ధూదిపాల వేణుధర్ రెడ్డి,ఎంపీపీ ధూదిపాల రేఖ, మండల కో-ఆప్షన్స్ సభ్యులు ఎంఎ సిరాజ్ ఖాన్, గంధం సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి తనయుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఎమ్.ఏ ఖైజర్ ఖాన్, రామావత్ రాజు నాయక్, ఎంపిటిసి లక్కీ దాస్ నాయక్, రామావత్ జగన్ నాయక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, కోట్ల జగదీశ్, వరికుప్పల శ్రీనివాస్, రామావత్ తుకారాం నాయక్,మంగ్యా నాయక్, కృష్ణ, సుఖ్య నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్, ఇస్లావత్ సురేష్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది

## బిఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి పంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలేదని తెలంగాణ ప్రజలు మా దేవుళ్ళని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక మాయ యుద్ధం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. 2014 ముందు కాంగ్రెస్ పార్టీ పాలించిందని అప్పుడు వ్యవసాయం ఎలా ఉండేదో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెసిఆర్ పాలనలో వ్యవసాయం ఎలా ఉన్నదో ప్రజలకు తెలుసు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 24 గంటల కరెంటు రావట్లేదని రైతుబంధు ఇంతవరకు కొంతమంది రైతులకు పడలేదని, వృద్ధాప్య పెన్షన్లు టైం కు ఇవ్వటం లేదన్నారు. రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తానని వారికి ఎలాంటి బోనస్ ఇవ్వలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని సోషల్ మీడియాలో ప్రచారం చేయాలన్నారు..13వ తారీఖున నల్గొండలో జరగనున్న టిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ సమావేశంలోజడ్పీ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, ఎలిమినేటి సందీప్ రెడ్డి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నరసింహా రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రశ్నిస్తే భౌతిక దాడులు చేస్తారా

- దాడులకు పాల్పడితే సహించం
- రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్
- ఆయనను దూసిస్తే ఊరుకునేది లేదు
- జడ్పీటీసీ అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ ను దూసిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఆయనను దూషించడాన్ని ప్రశ్నిస్తే దాడికి దిగుతామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం గుట్టలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తీరును వారు తప్పు బట్టారు. కేసీఆర్ అసమాన వ్యక్తి కాదని, దేశనాయకుల మెడలు వంచి, చావు నోట్ల తల పెట్టి తెలంగాణ ను సాధించారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే యాక్షన్ కు దిగుతామని చేప్పితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి కి సీఎం పదవి, బీర్ల అయిలయ్యకు ఎమ్మెల్యే పదవి వచ్చిందంటే అది మహానుభావుడు కేసీఆర్ పుణ్యమేనన్న సంగతి మరిచిపోవద్దని అన్నారు. ఆయన లేకపోతే తెలంగాణ లేదు, రేవంత్ కు సీఎం పదవి లేదన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రశాంత యాదగిరిగుట్టలో ఇండ్లను కూల్చి వేస్తూ అరాచకాలకు సృష్టిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేయాలని ప్రజలు ఓట్లేసి గెలిపించారని, 420 గ్యారెంటీ లు నియోజకవర్గరంలో ప్రతి ఇంటికి అందే లా చూడాలని అన్నారు. దాడులపై పెట్టె దృష్టి ని అభివృద్ధి పై సారించాలని అన్నారు. 2 నెలల పాలనలో గ్రామాల్లో కరెంట్ పోవడం, నీటి సమస్యలు ప్రజలు ఎదురుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు రైతులకు రైతు బంధు నిధులు రాకపోవడం దారుణమని అన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ దాడులకు దిగలేదని అన్నారు. మేమే దాడులకు పాల్పడితే మీ పరిస్థితి ఏందో పునరాలోచించాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడులు, తిట్లు, చెప్పులతో కొట్లాడుడే తప్ప అభివృద్ధి ప్రస్తావన రావడం లేదని తెలిపారు. మీ భాష తీరు మారకపోతే ప్రజలే మిముల్ని ఎక్కడికక్కడ ఆడ్డుకుని తీరుతారని అన్నారు. ఉద్యమాలు మాకు కొత్తేమీ కాదని, 100 రోజులు వేచి చూద్దామని మా బాస్ కేసీఆర్ హామీ ప్రకారం మౌనంగా ఉన్నామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులపై దాడికి పాల్పడితే ప్రతి దాడులు తప్పవని అన్నారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మహిళ విభాగం పట్టణ మాజీ అధ్యకురాలు ముఖ్యర్ల అండాలు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం స్వాతి, జిల్లా నాయకులు ఆరె యాదగిరి గౌడ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్, పేరబోయిన సత్యనారాయణ, పాండవుల భాస్కర్ గౌడ్, ముక్యర్ల శ్రీశైలం యాదవ్,మాటూరి బాలయ్య గౌడ్,కొన్యాల నర్సింహారెడ్డి,అంకం నర్సింహ,గడ్డం చంద్రం గౌడ్, బండి వాసు గౌడ్,మిట్ట అనిల్ గౌడ్,నర్సింహచారి పాల్గొన్నారు.

# నామమాత్రంగా సర్వే నిర్వహించిన భూసర్వే అధికారులు

- కేవలం 10 నిమిషాల్లోనే 114 సర్వే నెంబర్‌లో సర్వే పూర్తి
- సర్వేపై పలు అనుమానాలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమ దారులు ఆక్రమించారని గత వారం రోజులుగా చౌటుప్పల్ మండలం జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈనెల 5న ఆర్డీవో జగన్నాధరావుకు వినతి పత్రాన్ని అందించారు. 6వ తేదీన ఎమ్మార్వో హరికృష్ణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈనెల7 బుధవారం సర్వే నిర్వాహణ అధికారులు అక్కడికి వచ్చి కేవలం పది నిమిషాల్లోనే తూతూ మంత్రంగా 114 సర్వే నిర్వహించి వెళ్లిపోవడంపై ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడి హద్దులు నిర్ణయించవలసిన అధికారులే నిర్లక్ష్యం వహించడంపై దీని వెనక కుట్ర కోణాలు దాగి ఉన్నాయనే అనుమానాలను ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. గతంలో ఇదే సర్వే నెంబర్లలో ఆర్డీవో జగన్నాథ రావు సమక్షంలో సర్వే అధికారులు సర్వే నిర్వహించి హద్దులను గుర్తించి కడీలను నాటించడం జరిగింది. కానీ రెండు రోజులు తిరగకముందే అధికారులు నాటిన కడిరాళ్లను గుర్తుతెలియని వ్యక్తులు తీసి పారేశారు. దీనిని బట్టి కావాలనే కొంతమంది భూకబ్జాదారులు కుట్రలకు పాల్పడుతున్నారని ప్రజలు



ఆరోపిస్తున్నారు. ప్రజా ఉపయోగల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమికి రక్షణకంచే ఏర్పాటు చేసి అక్కడ ప్రభుత్వ భూమి అని చెప్పే విధంగా చూపిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆక్రమణదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# తక్కల్లపల్లిలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ మేతరి. ఏసు శోభారాణి తన సొంత ఖర్చులతో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ .బాలు నాయక్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, చింతపల్లిఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ముద్దం .సత్తమ్మ మారయ్య గౌడ్ ,ఎంపీటీసీ పొగాకు .శ్రీశైలం,పోతగోని .రామస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల. నాగభూషణం,జిల్లా నాయకులు దొంతం .సంజీవరెడ్డి , హరినాయక్, రవినాయక్,ముచ్చర్ల. యాదగిరి, అంగిరేకుల. గోవర్ధన్, కుర్మేడ్ మాజీ సర్పంచ్ రాటకొండ .రుద్రమాదేవి నరేంద్ర ప్రసాద్, పి. హెచ్. సి. ఎస్. చైర్మన్ లింగంపల్లి. వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి. నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముద్దం .రవీందర్ గౌడ్, దేవరకొండ నియోజకవర్గం యువజన కార్యదర్శి సిరసవాడ .జగన్, మాజీ ఉప.సర్పంచ్ ఇరగదిండ్ల. నరసింహ, కర్రే .మలప్ప అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాసారపు .సిద్దు, గూటం .మహేష్, కొరపాక .యాదయ్య, గూటం. కృష్ణ, గుటం .మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## - జర్నలిస్టుల దీక్షను విరమింపజేసిన ఆర్డీవో జగన్నాథరావు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : గత 6 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన స్థానిక చౌటుప్పల మండల పాత్రికేయులకు ఆరవ రోజు నిమ్మరసం ఇచ్చి ఆర్‌డిఓ జగన్నాథ రావు దీక్షను విలేకరుల చేత బుధవారం విరమింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, జర్నలిస్టులకు ఇచ్చేందుకు స్థల సేకరణ కోసం ప్రభుత్వ భూములను సర్వే చేయించడం జరిగింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు అందేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ (ఎన్ డి డి)కార్యక్రమం పై మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,సైన్స్ ఉపాధ్యాయులకు బుధ వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నులి పురుగు నివారణ మాత్రలు అందేలా ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. మాత్రల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసి వారు మాత్రమే వేసుకునే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవా లని సూచించారు. మాత్రలను వయసుకు తగినట్లుగా ఎంత నమూనాలో ఉపయో గించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ,చిన్ని,అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ టికెట్‌ని చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంటు టికెట్‌ని రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మరికంటి నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో లేకపోయినా ప్రతి కార్యకర్తకి అండగా ఉంటూ ఎవరికి, ఏ కార్యకర్తకి ఆపద కలిగిన నేనున్నానంటూ తనదైన శైలిలో సహాయం చేసి కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను కాపాడుతూ ప్రతి కార్యకర్త గుండెలో ముద్ర వేసుకున్న ఘనత చామల కిరణ్ కుమార్ రెడ్డి ది అని అలాంటివారికి పార్లమెంటు టికెట్ ఇచ్చినట్లయితే పార్లమెంట్ నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందని అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని విధాలుగా ఆలోచించి సమర్ధుడైన కిరణ్ కుమార్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి

## - తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గాన్ని విస్తరించి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల మున్సిపల్ కార్యాలయములో బుధవారము విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్కొ మంత్రికి మూడునాలుగు శాఖలున్నాయన్నారు. దీనితో నిర్వహణ, పర్యవేక్షణ, అభివృద్ధి ఇబ్బందిగా మారే ప్రమాదముందని తక్షణం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టి మంత్రి వర్గంలోకి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో ఒకేసారి గ్రాఫ్ పెరగడానికి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయమే కారణమన్న విషయాన్ని ఈ సందర్భంగా గమనించాలని ఆయన కోరారు. నిబద్దత, నిజాయితీ గల నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కోమటిరెడ్డి కుటుంబం మొదటి నుండి పనిచేస్తూ ముందుకువచ్చిందని అనేక పదవుల్లో తమ సమర్దతను చాటుకుంటూ ప్రజల మెప్పుకోరి, ప్రజల మద్దతు కోరి ముందుకొచ్చిన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ముందు పార్టీ అధిష్టానం మంత్రి వర్గంలోకి తప్పకుండ తీసుకుంటామని హామీ ఇచ్చిందని విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మంత్రివర్గ విస్తరణ చేపట్టి, మంత్రివర్గంలోకి రాజగోపాల్ రెడ్డిని తీసుకోవాలని ఆయన కోరారు. ఎంపీ ఎన్నికల ముందే విస్తరణ చేపట్టలని, అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై భువనగిరి ఎంపీ భాధ్యతలను, ఎన్నికల భాధ్యతను అప్పజెప్పాలని ఆయన కోరారు.

***- రాష్ట్రంలోనే చౌటుప్పల్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా***

తెలంగాణ రాష్ట్రంలోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. బుధ వారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో కుక్కలు, కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్నారని నివారణ చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో ఉన్న బెల్టు షాపులకు చర్యలు తీసుకోవాలని నిర్వహించినట్లు తెలిపారు. బెల్ట్ శాపుల నివారణ కోసం వార్డుల వారిగా అవగాహన కార్యక్రమం చేపడతామని చెప్పారు. వేసవికాలం వస్తున్నందున మున్సిపాలిటీలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్స్ కొయ్యడ సైదులు, పోలోజు వనజ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ, సందగళ్ళ విజయ, కాసర్ల మంజుల, అంతటి విజయలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలి

## బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గార్లపాటి జితేంద్ర కుమార్

కనగల్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర మెంబర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జితేంద్రకుమార్ అన్నారు. మండలంలోని మదనాపురం గ్రమంలో గాం చలో అభియాన్ లో భాగంగా పల్లె నిద్ర చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మూడోసారి ఇదే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని నరేంద్ర మోడీని మరో మారు ప్రధాన మంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పులకరం భిక్షం, ప్రోగ్రాం కన్వీనర్ తీరందాస్ కనకయ్య, నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

# జీతాలు లేక పారిశుధ్య కార్మికుల విధుల బహిష్కరణ

## పెరిగిన వేతనాలు అమలు కాలేదు

మోత్కూరు, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపల్ కార్మికులకు గత 3 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో బుధవారం కార్మికులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. మే నెలలో వెయ్యి రూపాలయు పెరిగిన వేతనాలు నేటికీ అమలు కాలేదని, నూనెలు, సబ్బులు, చెప్పులు, ఇతరాలు ఇవ్వడం లేదని, పిఎఫ్ కట్ చేస్తున్న జమ అవుతందా, లేదా తెలియదని కార్మికులు వాపోయారు. ఎన్నికల కారణంగా నవంబర్ నెల జీతం ఇంతవరకు ఇవ్వలేదని, నెల నెల వేతనాలు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించడంతో ఎక్కడ చెత్త అక్కడే ఉండి పోయింది. ఇప్పటికైనా వారికి సక్రమంగా వేతనాలు అందించాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది లక్ష్మి, శోభ, లింగమ్మ, సైదమ్మ, మల్లమ్మ, ఆండాలు, బుచ్చమ్మ, రేణుక, లచ్చమ్మ, అనూష, ఆండాలు, స్వప్న, ఎల్లమ్మ, గీత, పద్మ, యాదమ్మ, శ్రీహరి, రాములు, అరవిందు, ఎల్లయ్య, చంద్రయ్య, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# సిఐ వేంకటేశ్వర్లును సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ హిందూ కళాశాలలో బుధవారం రామన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట సిఐ వేంకటేశ్వర్లును శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లైన్స్ క్లబ్ గవర్నర్ గోవిందరాజు,సిహెచ్ వేంకటేశ్వర్లు,జెల్లా దాశరధ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు, ఎస్ సంజీవ రెడ్డి,యాపాల కృష్ణారెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి,జినుకల ప్రభకర్, డాక్టర్ పనకంటి భాస్కర్ రావు,అనంత రెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, గుత్తా నర్సింహ్మారెడ్డి, గోవర్ధన చారి, బోక్క పురుషోత్తం రెడ్డి, బోడ్డు వేంకటేశం,కే యాదిరెడ్డి,వై అనూవర్ణ దేవి, లక్ష్మీ,గాదె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ టీం ఆధ్వర్యంలో

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచారికు సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్.కూరెళ్ళ విఠలాచార్యను ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ సంస్థ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ గురువులు కూరెళ్ల విఠలాచార్య మా సొంత గ్రామం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ సభ్యులు రోశనగరి యాదయ్య, కళ్లెం ధర్మనీల, కోట సుధాకర్, కొండ మల్లేశం, లవణం ఉపేందర్, సిరా మహేష్, గంధమల్ల శ్రీనివాస్, రవి, రమేష్, శ్రీకాంత్, ఆవనగంటి స్వామి, తాటిపాముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలి

## మేక అశోక్ రెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : వరి పంట రోగాల భారిన పడి రైతాంగం తీవ్ర నష్టంలో ఉంటే వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదని, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కె.జే భవన్ లో జరిగిన రైతు సంఘం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రభీ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతుంది వరి రోగాల బారిన పడి ఎన్ని మందులు కొట్టినా కోలుకోవడం లేదని ఆయన అన్నారు. వరి ఎర్రబడగానే రైతులు పురుగులమందు దుఖాణాల వద్ద వారు ఇష్టారితిగా ఇచ్చిన పురుగు మందు కొట్టడంతో రోగాలు తగ్గక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారన్నారని, ఏఓ,ఎఇఓ లు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట రోగాన్ని నిర్ధారణ చేసి రైతులకు తగిన సలహాలు,సూచనలు ఇచ్చి అవగాహన కల్పించాలని, మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్,కందుల హనుమంతు,గాదె నరేందర్,చేగువేర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాల దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పాలనలో ఎలా ఉంటుందో ముందే ఊహించుకుని తమ వివిధ వేషధారణలో తమ తమ విధులను నిర్వహించడం జరిగినది. విద్యార్థులు ఉత్సవంతో కొందరు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, పీఈటీలుగా, డిఈఓగా, ఎమ్మెల్యేగా, మినిస్టర్లుగా నచ్చిన వృత్తిని వాళ్ళు ఎంచుకొని, వారి స్వయం పాలన ఎలా ఉంటుంది దానికి దిక్సూచిగా విద్యార్థులు పాల్గొని వారి విధులు నిర్వర్తించడం దీని పర్యవేక్షించిన ఉపాధ్యాయులు ఎంతో సంతృప్తికరంగా వీక్షించడంతో పాటు, తోటి స్నేహితులు విద్యార్థులు వారి విధులను స్వయం పాలనలలో నిర్వర్తిస్తూ ఉంటే విద్యార్థులు సంతోషకరంగా ఉండడం స్వయం పాలన శుభ సూచకం గా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్, సముద్రాల సీనయ్య, నీరజ,సౌజన్య, జగదీష్, రమాదేవి, చంద్రయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీపతిరావు అక్కిరెడ్డి ఈ దయ ఎబినేజర్ ఉమామహేశ్వరి సూర్య, నహిదశమి, దేవకుమార్, అశోక్ కుమార్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి రోజును సులవుదినంగా ప్రకటించాలి

## - భూక్యా సంతోష్ నాయక్



భువనగిరి మేజర్‌న్యూస్ఃసేవాలాల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి-15వ తేదిని సెతవు దినంగా ప్రకటించాలని కోరుతు లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని కోరుతు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రంను ఇచ్చారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ధిరావత్ రవి నాయక్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ శేఖర్ నాయక్, నాయకులు సముదర నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల చింతగూడెంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా అనుముల మండల పరిధిలో బుధవారం రోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతగూడెంలో విద్యార్థులే ఉన్నత అధికారులుగా, విద్యా అధికారులుగా ఒకరోజు విధులను నిర్వహించినారు. మరియు పాటలు నృత్యాలతో అలరించారు. ఈ ఒక్కరోజు నిర్వహించిన విధులలో ఉపాధ్యాయులు ఎలా బోధిస్తారు అనే విషయాన్ని కూడా విద్యార్థులు తెలుసుకున్నారు. నామ సుప్రియ టీచర్ వేషధారణ ప్రత్యేకత నెలకొని అందరిని ఆలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి రెడ్డి సత్యవతి, ఉపాధ్యాయులు నామ నరసయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం

## ఎంపీపీ దూదిపాల రేఖ



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్లపై గ్రామపంచాయతీ సిబ్బందితో చెత్తా చెదారం ఊడ్చి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ దూదిపాల రేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో వి.ఈ.ఎన్ రావు, కాసర్ల వెంకటయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఈవో వీరబాబు, అడ్మిన్ ఇంచార్జి కోట్ల సతీష్,పొట్ట లక్ష్మణ్, రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరి వేమన్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నేత కేసని లింగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డికి బుధవారం ఆయన జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, జడ్పిటిసి సభ్యులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా జన్మదిన కార్యక్రమాలు జరుపుకున్నారు.

# "షబ్ ఏ మేరాజ్ "పండుగ సెలవును ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది.ప్రతి సంవత్సరం పిబ్రవరి నెల -8వ తేదిన షబ్ ఏ మేరాజ్ పండగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సెలవుగా నిర్ణచించినది. షబ్ ఏమరాజ్ రోజున ముస్లీంలు పవిత్రమైన రోజుగా జరుపుకుంటారని, ప్రార్దనలు చేసుకుంటారని తెల్పారు.ఈరోజున ప్రభుత్వ బడులకు,ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రభుత్వ ప్రకటించినది.

# ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను ఎంపీఓ దొడ్డి నరేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామాల్లో గుంతలు పూడ్చడం, పిచ్చి మొక్కలు తొలగించడం, డ్రైనేజీలు శుభ్రపరచడం, శిథిలాలు తొలగించడం, అంటు వ్యాధులు నివారణకు డ్రై డే పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం వచ్చే బుధవారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో పల్లెకు పోదాం పదండి కార్యక్రమం

చిట్యాల, మేజర్‌న్యూస్ : పల్లెకు పోదాం పదండి(గావచలో)బస్తిచలో కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల పట్టణంలో పెద్దబాయి గూడెంలో 102 బూతులో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ మహిళలతో 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ఈ దేశానికి ప్రజలకు ఏమి చేశారో ప్రజల నుంచి తెలుసుకోవడం జరిగింది నరేంద్ర మోడీ మళ్ళీ అధికారంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పాపని వనాజ వాసుదేవ్ గారు మండల సహాయం ఇంచార్జి జయారపు రామకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు అరుణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఐ పి.రవీందర్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.రవీందర్ అన్నారు. మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామస్థులకు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన కొంతకాలం నుంచి సైబర్ నేరాలు పెరిగాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాలు, మత్తుమందు అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు వేసవికాలంలో విలువైన వస్తువులను ఇండ్లలో ఉంచ వద్దని వేసవిలో దొంగల బెడద ఎక్కువగా ఉంటుంది కనుక తగు జాగ్రత్తతో ఉండాలని ఆయన సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలలో తిరుగుతుంటే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, గ్రమశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, సిబ్బంది ప్రవీణ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి లేకున్నా ప్రజా సేవకుడినే

## - మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సర్పంచ్ పదవి లేకున్నా తాను ప్రజా సేవకుడినేనని మండల పరిధిలోని లింగాల గ్రామ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు. గ్రామంలో బుధవారం గత పాలక మండలికి గ్రామస్థులు వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వెంకన్న మాట్లాడుతూ ఐదేళ్ల పాలన ఎంతో తృప్తినిచ్చిందని అన్నారు. తమ పాలనకు సహకరించిన అధికారులకు, పాలకమండలికి, ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్‌గా సేవలందించిన వెంకన్న మరిన్ని ఉన్నత పదవులు ఆశించలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి యర్రంశెట్టి కిరణ్, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, గత పాలకమండలి సభ్యులు, పంచాయతీ సిబ్బంది రణపంగ వెంకటయ్య, బోల్లం నాగరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# సొంతగూటికి చేరుకున్న సీనియర్ రాజకీయ నాయకులు భాషబోయిన రాజేష్



భువనగిరి మేజర్‌న్యూస్ః గత 20 సంవత్సరాలుగా విద్యానగర్ అడ్డాగా రాజకీయ జీవితంను ప్రారంబించి తన కంటు విద్యనగర్ కాలనీలో పేరు సంపాదించుకుని, అన్ని వేళ్ళల ప్రజలకు అందు బాటులో ఉంటు,కాలనీ అబివృద్దిలో తన ముద్ర వేసుకుని,100 శాతం మౌళిక వసతులను నేరవేర్చి,కాంగ్రేస్ పార్టీలో కౌన్సిలర్‌గా వార్డులోని అన్ని మౌళిక వసతులను తీర్చి,గత ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీలో చేరి,తిరిగి బుదవారం భువనగిరి కాంగ్రేస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆశ్శీసులతో కాంగ్రేస్ పార్టీలో చేరినారు.

# గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 150 మందికి వైద్య పరీక్షలు





నల్లగొండ, మేజర్‌న్యూస్ ః గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2వ రోజు బుధవారం నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ ద్వారా "కోయిన్ క్యాన్సర్" క్లీనిక్ సౌజన్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో, రేడియేషన్ రహిత, అత్యంత గోప్యంగా, మానవ స్పర్శ లేకండా ఉచిత ఓరల్ క్యాన్సర్, మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు అదేవిధంగా క్లోవ్ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత దంత పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. దాదాపు 2వ రోజు 150 మందికి పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి-అఖిల రెడ్డి ల సారథ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక వార్డ్ కౌన్సిలర్ యామ కవిత దయాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు హరికృష్ణ, అయితగాని స్వామి గౌడ్, కంచర కుంట్ల గోపాల్ రెడ్డి, నాగుల పంచ వెంకటేశ్వరరావు, పాదురీ ఇంద్రసేన రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, రేగట్టే సైదులు వలిశెట్టి మల్లయ్య, బైరగోని శ్రీనివాస్, బోస్కొ మల్లేష్, ఎపిఎస్ అమరేందర్, పిఏ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలు

దేవరకొండ, మేజర్‌న్యూస్ః స్థానిక దేవరకొండ పట్టణం అబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారం రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి ఉత్సవాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి అయిన రమాబాయి జీవితం నేటి సమాజానికి ఆదర్శమైనది,





ఆమె తోడ్పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కృషి సమాజానికి సహకారం వల్ల బడుగు బలహీన వర్గాలలో వెలుగు నిచ్చింది. నేటి మహిళలు బహు జన రాజ్యం కోసం పాటుపడాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజారావు, కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను(ఎక్స్ ఆర్మీ), మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పండ్ల గోపి, జగదీష్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ః మండలంలోని మేటిచందాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యయులు స్వప్న పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో మెరిశారు. తమ స్కూల్ విద్యార్థుల వేషధారణను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊరుపక్క సరిత నగేష్, మాజీ సర్పంచ్ ప్రసన్న రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 15,03,141.



# ఈనెల 11న అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలో ఫిబ్రవరి 11వ తేదీన పాతబస్తీ హనుమాన్‌నగర్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా నేడు హైదరాబాద్ రోడ్ మర్రిగూడ ఎల్లమ్మ దేవాలయం నుండి ప్రారంభం అయినా అభయాంజనేయస్వామి ఏకశిలా విగ్రహం నగరోత్సవ (ఊరేగింపు) శోభాయాత్ర సేవా కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఇంచార్జ్ పిల్లి రామరాజు యాదవ్.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## రత్తిపల్లి ప్రత్యేక అధికారి నేలపట్ల నరేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని రత్తిపల్లి ప్రత్యేక అధికారి నేలపట్ల నరేష్ అన్నారు. బుదవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం 8 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధులు, మురికికాల్వలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో దోమల నివారణ చేపట్టి పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.రత్తిపల్లి గ్రామాన్ని స్వచ్ఛ రత్తిపల్లిగా తీర్చిదిద్దాలని ప్రజల్ని కోరినారు. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, వాటర్ మెన్ శంకరయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ ఎంపీడీవోగా తుంగతుర్తి వెంకటాచారి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ ఎంపీడీవోగా తుంగతుర్తి వెంకటాచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా వెంకటాచారి గతంలో డిప్యుటేషన్ పై పాలకీడు మండల ఎంపీడీవోగా బదిలీపై వెళ్ళగా మరలా మండలానికి ఎంపీడీవోగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవికాలంలో నీటి సమస్య లేకుండా స్పెషల్ ఆఫీసర్ల సహకారంతో పరిష్కరించాలని అన్నారు. కాగా వెంకటాచారి డిప్యూటేషన్ బదిలీలో ఉన్నంతకాలం సూపరిడెంట్ బాణాల శ్రీనివాస్ ఇంచార్జీ ఎంపీడీవోగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు వెంకటాచారికి స్వాగతం పలికారు.